# కెరీర్ గైడెన్స్ హోటల్ మేనేజ్‌మెంట్

**శరవేగంగా విస్తరిస్తున్న ఆతిథ్య రంగం.. వేలాది అవకాశాల తరంగంగా మారుతోంది.. పర్యాటకుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండటంతో.. అదే స్థాయిలో.. హాస్పిటాలిటీ రంగంలో మానవ వనరులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడుతోంది.. దాంతో హాస్పిటాలిటీ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్‌కెరీర్‌గా ఎంచుకునే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. కోర్సు పూర్తవగానే ఉద్యోగంలో చేరాలను కునేవారికి.. కష్టపడే ఉత్సాహవంతులకు ఈ రంగంలో ఉపాధి అవకాశాలకు కొదవలేదు. టూరిజం, హోటళ్లు, రిసార్టులు, అత్యంత విలాసవంతమైన ఫైవ్‌స్టార్ హోటళ్ల విస్తరణతో ఈ డిమాండ్ ఏర్పడుతోంది.**

ఆర్థిక మాంద్యంతో అన్ని రంగాలు కుదేలవుతున్న పరిస్థితుల్లో కూడా సంక్షోభం తాకని రంగంగా హోటల్ పరిశ్రమ నిలిచింది. అప్పటి పరిస్థితుల్లో కూడా 40 శాతం మానవ వనరులు అవసరం ఉన్న రంగంగా నిలవడమే దీనికి తార్కాణం. దేశానికి వచ్చే విదేశీ పర్యాటకుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుండటంతో ఆతిథ్య రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. దీంతో హాస్పిటాలిటీ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులకు డిమాండ్ పెరుగుతోంది.

- **ప్రధాన విభాగాలు:** హోటల్ మేనేజ్‌మెంట్ లో ప్రధానంగా నాలుగు విభాగాలు ఉంటాయి. అవి..
- **ఫుడ్ ప్రొడక్షన్:** ఈ విభాగంలో ఆహారం తయారు చేస్తారు.
- **ఫుడ్ అండ్ బెవరేజ్ సర్వీస్(ఎఫ్ అడ్ బీ):** ఈ విభాగంలో హోటల్‌లో అతిథుల అవసరాల్ని గుర్తించి ఆ మేరకు ఏర్పాట్లు చేస్తారు.
- **ఫ్రంట్ ఆఫీస్:** అతిథులను సాదరంగా ఆహ్వానించి వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటంలో ఫ్రంట్ ఆఫీస్‌ది కీలక పాత్ర.
- **హౌస్ కీపింగ్:** అతిథులు హోటల్ రూంలో దిగినప్పటి నుంచి ఖాళీ చేసి వెళ్లే వరకూ... హోటల్‌ను తమ సొంతం ఇల్లులా సకల సౌకర్యాలు కల్పించడం హౌస్‌కీపింగ్ బాధ్యత.
- గతంలో ఫుడ్ ప్రొడక్షన్ విభాగం పట్ల యువత అమితాసక్తి చూపేది. ఇప్పుడంతా ఫుడ్ ప్రొడక్షన్ కంటే కూడా ఫ్రంట్ ఆఫీస్, ఎఫ్ అండ్ బీ సర్వీస్ ఉద్యోగాలపట్ల మొగ్గ ఎక్కువగా కనిపిస్తోంది. ఊరిస్తున్న సర్వీస్ సెక్టారే అందుకు కారణం. ఫ్రంట్ ఆఫీస్ విభాగంలో పనిచేసేవారికి మంచి కమ్యూనికేషన్ స్కిల్స్, మేనేజీరియల్ నైపుణ్యాలు వంటి సాఫ్ట్ స్కిల్స్ కూడా అవసరం. కస్టమర్ రిలేషన్స్, బిజినెస్ డవలప్‌మెంట్, హ్యూమాన్ రిసోర్స్ ఫంక్షన్, సేల్స్ అండ్ మార్కెటింగ్‌కు ఈ స్కిల్స్ తప్పనిసరి. ఇప్పుడు బ్యాంకులు, హాస్పిటల్స్, టెలికాం, బీపీవో కంపెనీలు కూడా హోటల్‌మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్లను పెద్దయెత్తున నియమించకుంటున్నాయి.

### అవకాశాలు:

హోటల్‌మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ కోర్సులు పూర్తి చేసిన వారికి విభిన్న అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. కిచెన్ వర్క్, ఫుడ్ సర్వీస్, హౌస్‌కీపింగ్, ఫ్రంట్ ఆఫీస్‌లలో ఏదైనా ఒకదాన్ని ఎంచుకుని కెరీర్ లో స్థిరపడవచ్చు. ఈ రంగంలో మంచి ఎక్స్‌పీరియన్స్, ప్రతిభ, మంచి పనితీరు ఉంటే ఆకర్షణీయ వేతనం పొందొచ్చు. ఫుడ్ అండ్ బెవరేజ్(ఎఫ్ అండ్ బీ), హౌస్‌కీపింగ్, అకౌంటింగ్, మార్కెటింగ్, రీక్రియేషన్, కంప్యూటర్, అప్లికేషన్స్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్, సెక్యూరిటీ, ఫైర్‌ఫైటింగ్, పబ్లిక్ రిలేషన్స్ వంటి వివిధ విభాగాల్లో అవకాశాలు ఉంటాయి.

### విదేశాల్లో:

హోటల్‌మేనేజ్‌మెంట్ అభ్యర్థులకు విదేశాల్లో కూడా అవకాశాలు బోలెడు. ముఖ్యంగా నిత్యం పర్యాటకులతో రద్దీగా ఉండే యూరప్ దేశాలైన ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, స్పెయిన్‌తోపాటు కెనడా, అమెరికా వీరికి చక్కని వేదికలుగా నిలుస్తున్నాయి. క్రూయిజ్‌షిప్‌లు, ఎయిర్‌లైన్ సంస్థలు, టూరిజం రిసార్ట్‌లలో కూడా అవకాశాలు బోలెడు. స్పానిష్, ఫ్రెంచ్, జర్మన్ వంటి ఫారీన్ భాషల్లో ప్రావీణ్యం.. కెరీర్ ఉన్నతికి దోహదం చేస్తుంది. ఇక్కడి ఉద్యోగాల కోసం ఆన్‌లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వెబ్‌సైట్ల ద్వారా సంబంధిత సమాచారాన్ని పొందొచ్చు.

### హోదాలు:

మేనేజ్‌మెంట్ ట్రైనీ, కస్టమర్ రిలేషన్స్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్, కిచెన్ మేనేజ్‌మెంట్/ హౌస్‌కీపింగ్ మేనేజ్‌మెంట్, కేటరింగ్ ఆఫీస్, చెఫ్ ఇన్ హోటల్స్, ఫ్లైట్ కిచెన్స్, క్రూయిజ్, ఫాస్ట్‌ఫుడ్ చెయిన్స్ అండ్ అలైడ్ ఇండస్ట్రీ, కేబిన్‌క్రూ ఇన్ నేషనల్ అండ్ ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్, ఎగ్జిక్యూటివ్స్ ఇన్ టూరిజం డవలప్‌మెంట్ తదితర హోదాల్లో అవకాశాలుంటాయి. అనుభవం, ప్రతిభ ఆధారంగా పని చేస్తున్న విభాగాన్ని బట్టి పదోన్నతులు కూడా ఉంటాయి. హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఫ్యాకల్టీగా కూడా స్థిర పడొచ్చు.

### జాబ్ అవెన్యూస్

హోటల్‌మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ కోర్సులు పూర్తి చేసిన వారికి హోటల్ అండ్ రెస్టారెంట్ మేనేజ్‌మెంట్, హయత్, ఒబెరాయ్స్, తాజ్

గ్రూప్, ఐటీసీ షెరటాన్ వంటి ప్రముఖ హోటళ్లు, ఎయిర్‌లైన్ కేటరింగ్ అండ్ కేబిన్ సర్వీసెస్, క్లబ్ మేనేజ్‌మెంట్, క్రూయిజ్‌షిప్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ కేటరింగ్, హోటల్ అండ్ టూరిజం అసోసియేషన్స్, గెస్ట్ హౌస్‌లు, ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌ల తోపాటు రైల్వేలు కూడా ఉపాధి వేదికలుగా నిలుస్తున్నాయి. సొంతంగా కేటరింగ్ కంపెనీలను స్థాపించుకోవడం ద్వారా స్వయం ఉపాధి పొందొచ్చు. బ్యాంకులు, హాస్పిటల్స్, టెలికాం, రిటైల్ రంగం, ఎమ్మెన్సీలు, బీపీఓల్లో కూడా అవకాశాలు లభిస్తాయి.

## వేతనాలు:

హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తిచేసిన విద్యార్థులకు ఆకర్షణీయమైన వేతనాలు లభిస్తున్నాయి. ప్రారంభంలోనే ఐదంకెల జీతాన్ని సొంతం చేసుకోవచ్చు. మేనేజ్‌మెంట్ ట్రైనీగా అయితే రూ. 15 నుంచి రూ. 18 వేలు, ట్రైనీ సూపర్‌వైజర్‌కైతే రూ. 10 నుంచి రూ. 14 వేలు, మిగతా విభాగాల వారికి రూ. 10 వేలు వరకూ వేతనం లభిస్తుంది. తర్వాత అనుభవం, ప్రతిభ ఆధారంగా ₹ 30,000 నుంచి ₹ లక్ష వరకు సంపాదించవచ్చు. ఐటీ ఉద్యోగులతో సమానమైన సౌకర్యాలను హాస్పిటాలిటీ ఉద్యోగులకు సదరు కంపెనీలు కల్పిస్తున్నాయి.

## సెక్టర్ గ్రోత్:

ఆర్థికాభివృద్ధి వేగవంతం కావటంతో హోటల్ పరిశ్రమకు మహర్దశ వచ్చిందని చెప్పొచ్చు. ఓ మోస్తరు హోటల్ కూడా రోజుకు 250 డాలర్లు వసూలు చేస్తుందంటేనే ఈ రంగానికి ఎంత డిమాండ్ ఉందో అర్థమవుతుంది. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో హోటల్ పరిశ్రమలో మనదేశం రెండో స్థానంలో ఉంది. దేశంలో విదేశీ మారక ద్రవ్యాన్ని అందిస్తోన్న రంగాల్లో పర్యాటక రంగానిది మూడో స్థానం. వచ్చే దశాబ్దంలో మన దేశం టాప్ 5లో ఒకటిగా ఉంటుందని అంచనా. బహుళ జాతి సంస్థలకు చెందిన బడా కంపెనీలు జాయింట్ వెంచర్స్ రూపంలో దేశంలో ప్రవేశిస్తున్నాయి. ఇప్పటికే 300 హోటళ్ల స్థాపనకు భారత ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. విదేశాలకు చెందిన 40 హోటల్ గ్రూప్స్ దేశంలో అడుగుపెట్టబోతున్నాయి, తదనుగుణంగా మావన వనరుల అవసరం ఉంటుంది. ఇన్ని పరిణామాల నేపథ్యంలో హోటల్ మేనేజ్‌మెంట్ అభ్యర్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని చెప్పొచ్చు.

## ప్రవేశం:

హోటల్ మేనేజ్‌మెంట్ ప్రవేశానికి సంబంధిత అంశంలో డిగ్రీ లేదా డిప్లొమా ఉంటే చాలు. దేశంలో ప్రభుత్వ, ప్రయివేటు రంగంలోని పలు ఇన్‌స్టిట్యూట్‌లు హోటల్ మేనేజ్‌మెట్‌లో సర్టిఫికెట్ నుంచి గ్రాడ్యుయేషన్ వరకు పలు రకాల కోర్సులను అందిస్తున్నాయి. కోర్సులను బట్టి అర్హతలు ఉంటాయి. సర్టిఫికెట్/డిప్లొమా కోర్సులకు పదో తరగతి, బ్యాచిలర్ కోర్సులకు ఇంటర్మీడియెట్, పీజీ డిప్లొమా కోర్సులకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు అర్హులు. అడ్మిషన్ సంబంధిత సమాచారాన్ని ఆయా ఇన్‌స్టిట్యూట్‌ల వెబ్‌సైట్ల లేదా నేరుగా పొందొచ్చు.

## కోర్సుల వివరాలు..

- డిప్లొమా ఇన్ హౌస్‌కీపింగ్
- డిప్లొమా ఇన్ ఫ్రంట్ ఆఫీస్
- డిప్లొమా ఇన్ ఫుడ్ అండ్ బివరేజ్ సర్వీస్
- డిప్లొమా ఇన్ బేకరీ అండ్ కన్‌ఫెక్షనరీ
- డిప్లొమా ఇన్ ఫుడ్ ప్రొడక్షన్
- ఎస్సీ ఇన్ హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్
- సర్టిఫికెట్ కోర్స్ ఇన్ హోటల్ అండ్ కేటరింగ్ మేనేజ్‌మెంట్
- క్రాఫ్ట్స్‌మెన్ కోర్స్ ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్
- క్రాఫ్ట్స్‌మెన్ కోర్స్ ఇన్ ఫుడ్ ప్రొడక్షన్
- పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ డైయిటిక్స్ అండ్ హాస్పిటల్ ఫుడ్ సర్వీస్
- పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ అకామొడేషన్ ఆపరేషన్ అండ్ మేనేజ్‌మెంట్ ఎంస్సీ హాస్పిటా లిటీ అడ్మినిస్ట్రేషన్

## హైదరాబాద్‌లోని హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లు:

- **ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కలినరీ ఆర్ట్స్**
  వెబ్‌సైట్: http://www.iihmca.org/
- **ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కేటరింగ్**
- **ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్**
  వెబ్‌సైట్: www.ihmhyd.org
- **రీజెన్సీ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్ మెంట్**
  వెబ్‌సైట్: www.rchmct.org
- **గ్రీన్‌ఫీల్డ్స్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్**
  వెబ్‌సైట్: www.gfcchm.com
- **శ్రీ శక్తి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్**
  వెబ్‌సైట్: www.sschm.com
- **కలినరీ అకాడెమీ ఆఫ్ ఇండియా**
  వెబ్‌సైట్: www.iactchefacademy.com
- **పయొనీర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్**
  వెబ్‌సైట్: www.pihmhyd.co.in
- **గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్**
  వెబ్‌సైట్: www.gihm.co.in

## జాతీయ స్థాయిలో:

నేషనల్ కౌన్సిల్ ఫర్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్యాటరింగ్ టెక్నాలజీ దేశ వ్యాప్తంగా జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ)ను నిర్వహిస్తోంది. దీనికి ఇంటర్మీడియెట్ లేదా 10+2 అర్హత. ప్రతి ఏటా డిసెంబ

SAKSHI

ర్‌లో నోటిఫికేషన్ వెలువడుతుంది. ఏప్రిల్/మే నెలలో పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో న్యూమరికల్ ఎబిలిటీ అండ్ సైంటిఫిక్ అప్టిట్యూడ్, రీజనింగ్ అండ్ లాజికల్ డ్యూరేషన్, జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, అప్టిట్యూడ్ ఫర్ సర్వీస్ సెక్టార్ విభాగాల్లో ప్రశ్నలు ఉంటాయి. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి దేశంలోని టాప్ 31 హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లలో బీఎస్సీ ఇన్ హాస్పిటాలిటీ అండ్ హోటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుల్లో ప్రవేశం లభిస్తుంది. హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కూడా ఈ పరీక్ష ద్వారానే బీఎస్సీ కోర్సులో అడ్మిషన్ కల్పిస్తుంది.

- బీఎస్సీ హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తి చేసిన విద్యార్థులు సాధారణ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులతోపాటు యూపీఎస్సీ, రైల్వేలు వంటి అన్ని ప్రభుత్వ సంస్థల ఉద్యోగాల కోసం పోటీ పడవచ్చు.

SAKSHI